క్లుప్తంగా

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



వేణుగోపాల్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం డేనియల్, పీడీ నాగేంద్రబాబు

యాడికి: అనంతపురంలో శుక్రవారం జరిగిన అండర్–14 బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రాయలచెరువు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి వేణుగోపాల్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం డేనియల్ తెలిపారు. శనివారం పాఠశాలలో వేణుగోపాల్‌ను అభినందించారు. త్వరలో శ్రీకాకుళం జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో వేణుగోపాల్ పాల్గొంటారని హెచ్‌ఎం, పీడీ నాగేంద్రబాబు తెలిపారు.

ఫాగింగ్ చేయించాలని వినతి

గుంతకల్లుటౌన్: పట్టణంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను సీపీఎం నాయకులు కోరారు. శనివారం కమిషనర్‌ను ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణంలో దోమలతో పాటు ప్రధాన రహదారులు, వీధుల్లో తెల్లటి పురుగుల రూపంలో వైరస్ సోకిందనంటూ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నార న్నారని తెలియజేశారు. సీపీఎం నాయకులు మారుతి, రమేష్, జగ్గిలి రమేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెద్దపప్పూరు: రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్ పోటీలకు నరసాపురం జెడ్పీహైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ రామాంజినమ్మ శనివారం తెలిపారు. అండర్–14, అండర్ –17 విభాగాల్లో నవంబరు 3 నుంచి 5 వరకు కాకినాడలో జరిగే క్రీడల్లో పాఠశాలకు చెందిన వి.యమున, వి.భానుశ్రీ, శ్రీహరిణి, పల్లవి, విష్ణుశ్వరి, వంశి కుమార్, శివకేశవ, మౌనిక పాల్గొంటారన్నారు. పాఠశాల హెచ్‌ఎం షఫియా, ఉపాధ్యాయులు రఘురాముడు, రవీంద్రనాథ్, మహబూబ్ బాషా, మధుబాబు, సాంబశివారెడ్డి, పీరయ్య తదితరులు విద్యార్థులను అభినందించారు.

ఘనంగా నారాయణుడి కల్యాణం



అలంకరణలో ఉత్సవమూర్తులు

పెద్దపప్పూరు: ఆశ్వీయుజ మాసం పౌర్ణమి సందర్భంగా శనివారం అర్చకస్వాములు సుధీర్‌కుమార్ శర్మ, బాలసుబ్రమణ్య శర్మ, సునీల్‌కుమార్ శర్మ స్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం నారాయణ స్వామి, శ్రీదేవి, భూదేవి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. భక్తులకు ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, ఈట సుబ్రమణ్యంలు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటా



చిత్రచేడులో కార్యకర్త నాగేంద్రను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు: నియోజక వర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన చిత్రచేడులో అనారోగ్యంతో బాధ పడుతున్న మాజీ ఎంపీపీ రఘునాథరెడ్డి, కార్యకర్త నాగేంద్రను పరామర్శించారు. అనంతరం జి.వెంకటాంపల్లిలో నాయకుడు నారాయణరెడ్డిని పరామర్శించి ఆరోగ్యంపై ఆరా తీశారు. కార్యకర్తలకు ఆర్థికసాయం అందించారు. నాయకులు గూడూరు సూర్యనారాయణరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, మండల కన్వీనర్ ఎద్దుల శరబారెడ్డి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శేషారెడ్డి, రవీంద్రారెడ్డి, నాగభూషణ, వెంకటస్వామిగౌడ్ ఉన్నారు.

తాడిపత్రి అర్బన్: స్థానిక బిందెల కాలనీలో జరుగుతున్న అండర్ డ్రైనేజీ మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, మున్సిపల్ అధికారులకు సూచించారు.

రామాయణం నిత్యజీవిత పారాయణం

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లు టౌన్: ఆదికవి మహర్షి వాల్మీకి రచించిన రామాయణం నిత్యజీవిత పారాయణం లాంటిదని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం మహర్షి వాల్మీకి జయంతిని వాల్మీకి సంఘం, వైఎస్సార్‌సీపీ, వివిధ పార్టీల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే వైవీఆర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, ఎంపీపీ మాధవి, వాల్మీకి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చాముండేశ్వర్, మాచర్ల ఎల్లప్ప, మున్సిపల్ మాజీచైర్మన్ రామలింగప్ప, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గాదిలింగేశ్వర బాబు తదితరులు వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణం భారత ప్రజల జీవనాడి అని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సుంకప్ప, మోహన్, వాల్మీకి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండల కేంద్రంతో పాటు ఇల్లూరు, మర్తాడులో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శనివారం వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. గార్లదిన్నె బస్టాండ్ సర్కిల్లో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు నల్లప్ప, నాయకులు రామాంజనేయులు, రవి, ఆదినారాయణ, రఘు, బీఎస్ రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

యల్లనూరు: స్థానిక గ్రంథాలయంలో శనివారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. లైబ్రేరియన్ ప్రకాష్‌రెడ్డి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంతో పాటు, చందన గ్రామంలో శనివారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పాత పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, వార్డు సభ్యుడు తిరుపతి, వాల్మీకి సంఘం నాయకులు కంబగిరి, బాలపెద్దయ్య గుర్రాల కంబగిరి స్వామి, ఉదయ్, రంగనాయకులు, రంగస్వామి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుంతకల్లు: పట్టణంలో మార్కెట్‌రోడ్డులోని వాల్మీకి విగ్రహానికి కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, పర్యాటక శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మంజుల వెంకటేష్, రాష్ట్ర నాయకులు శేఖన్న, సీనియర్ నాయకులు పసుపుల హరిహరినాథ్, పట్నం రామాంజినేయులు, కొలిమి రామాంజినేయులు, వనగొంది విజయలక్ష్మీ, బీజేవైఎం పట్టణ కార్యదర్శి వీ.మహేష్‌లు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: గన్నెవారిపల్లి, సజ్జలదిన్నె, చుక్కలూరు గ్రామాల్లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈయా గ్రామాల్లో వాల్మీకులు వాల్మీకి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విరివిగా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం వాల్మీకి చిత్రపటానికి గ్రామోత్సవం నిర్వహించారు. వాల్మీకి సంఘం నాయకులు హనుమంతు, రామంజి, గిరి, చిన్న ఓబులేసు, ఈశ్వరయ్య, కంబగిరి, బాలయ్య, పెద్ద ఓబులేసు, సీపీఐ మండల కార్యదర్శి నాగరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: చెర్లోపల్లిలో శనివారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి పూజలు చేపట్టారు. అనంతరం గ్రామంలో ఆయన చిత్ర పటాన్ని ఊరేగించారు.

పామిడి: వాల్మీకి జయంతి సందర్భంగా శనివారం వాల్మీకి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆలయంలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వాల్మీకి ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. వాల్మీకి సంఘం అధ్యక్షుడు ఎంఎస్ ఈశ్వరయ్య, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు, మాజీ కౌన్సిలర్ ఎం రామాంజనేయులు, వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, రామాంజనేయులు, సుధాకర్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలో శనివారం వైఎస్సార్‌సీపీ , వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కర్నూలు రోడ్డులో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, గురు ప్రసాద్ యాదవ్, శివయ్య, శంకర్, కౌన్సిలర్లు, వాల్మీకులు పాల్గొన్నారు.

శింగనమల: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు శింగనమలలో వాల్మీకులు శనివారం ఘనంగా నిర్వహించారు. శింగనమలలో రామాలయం వద్ద వాల్మీకి, సీతరాముల చిత్ర పటాలకు పూజలు చేపట్టారు. భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం వాల్మీకి, సీతరాముల చిత్రపటాలను ఊరేగించారు.

పెద్దపప్పూరు: తిమ్మనచెరువులో శనివారం వాల్మీకి మహర్షి జయంతి జరిగింది. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, వాల్మీకులు పాల్గొన్నారు.



తాడిపత్రిలో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



బుక్కరాయసముద్రంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, సాంబశివారెడ్డి



పాతగుంతకల్లులో వాల్మీకి విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్ తదితరులు



వాల్మీకి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి శ్రీపాదయశోనాయక్



పామిడిలో వాల్మీకి ఉత్సవ విగ్రహ ఊరేగింపు దృశ్యం

వాల్మీకి బాటలో నడుద్దాం

- ఎమ్మెల్యేలు జొన్నలగడ్డ పద్మావతి, కేతిరెడ్డి పెద్దారెడ్డి

శింగనమల: ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి చూపిన బాటలో నడుద్దామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని శనివారం ఆమె ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి బుక్కరాయసముద్రం ఆర్టీసీ బస్టాండ్ అవరణలోనున్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవాళికి మార్గ నిర్దేశమన్నారు. అధర్మం నుంచి ధర్మం, అసత్యం నుంచి సత్యం వైపు సమాజాన్ని నడిపించాలన్నదే వాల్మీకి మహర్షి ఆశయమన్నారు. ఎంపీపీ సునీత, జడ్పీటీసీ భాస్కర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ నరేష్, సర్పంచ్ పార్వతి, ఎంపీటీసీ కాలువ వెంకటలక్ష్మి, చికెన్ నారాయణస్వామి, మనేరి కొండమ్మ, చంద్రమోహన్, నాగరాజు, సొసైటీ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, ఆలూరు రమణారెడ్డి పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం ఆదర్శప్రాయం

తాడిపత్రి అర్బన్: మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శనివారం వాల్మీకి జయంతి సందర్భంగా స్థానిక యల్లనూరు రోడ్డు సర్కిల్ వద్ద నున్న వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకిగా రామాయణంతో మనిషి జీవన విధానాన్ని అందరికీ తెలియజేశారని అన్నారు. ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకుని తమ జీవితంలో చెడు అలవాట్లను వదిలిపెట్టి మంచి పనులను చేస్తూ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో సీఎం జగనన్న



గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరి సాంబశివారెడ్డి



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె: గ్రామ సచివాలయాల ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల గుండెల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శనివారం కమలాపురంలో గ్రామ సచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలసి ప్రారంభించారు. గ్రామ సచివాలయం, ఆర్బీకే,హెల్త్ క్లినిక్ నిర్మాణాలు పూర్తి కావడంతో గ్రామాలు కొత్త శోభను సంతరించుకున్నాయన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు,సకాలంలో అందించడానికి రైతు భరోసా కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. గ్రామాల్లోనే హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్‌ల స్థలదాత శంకర్‌రెడ్డి దంపతులను సన్మానించారు. యూపీఎస్సీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్ర రెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి, సర్పంచు అంజినమ్మ, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణ,నాయకులు శంకర్‌రెడ్డి, సుంకిరెడ్డి, నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, రామాంజనేయులు నాయక్, తిరుపాలమ్మ, నాగేంద్ర, దాసునాయక్ పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

బుక్కరాయసముద్రం: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రజలను కోరారు. శనివారం రేకులకుంట, అమ్మవారిపేటలో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలసి గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. ఏదైనా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రాకున్నా... వాటిని పరిశీలించమని, సచివాలయ సిబ్బందికి, మండల అధికారులను అక్కడికక్కడే పిలిచి ఆదేశాలు జారీ చేశారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, వైస్ ఎంపీపీ జయలక్ష్మి, ఆలూరి రమణారెడ్డి, సర్పంచ్‌లు నరసమ్మ, పార్వతి, నియోజకవర్గ యువనేత ఆలూరి ఎర్రిస్వామిరెడ్డి, మండల కన్వీనర్ అంకే నరేష్, ఎంపీటీసీ కాలువ వెంకటలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, సాకే నారాయణస్వామి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు సాకే రామకృష్ణ, బోనా నాగలింగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, పూల నారాయణ స్వామి, చికెన్ నారాయణస్వామి, సాకే లక్ష్మీనారాయణ, ముత్యాల రంగా తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రిన్సిపాల్‌ను నియమించాలి

గుత్తి: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు మహిళా ప్రిన్సిపాల్‌ను నియమించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ ఆధ్వర్యంలో శనివారం బాలికల కాలేజీలో విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ ప్రవర్తనకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఇదిలా ఉండగా అధ్యాపకులు, విద్యార్థులను వేధిస్తున్న ప్రిన్సిపాల్ సంజీత్ నాయక్‌ను వెంటనే విచారణ చేసి సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్‌నాయక్ డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులతో కలిసి ఆందోళన చేపట్టారు.

జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

యాడికి: జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి అన్నాదొరై సచివాలయ సిబ్బందికి సూచించారు. శనివారం ఎంపీడీఓ సమావేశ భవనంలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అంతకుమునుపు ఆయన పిన్నేపల్లె, చందన రహదారిలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలను పరిశీలించారు. ఎంపీడీఓ లక్ష్మినారాయణ, హౌసింగ్ ఏఈ ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

గుత్తి చెరువు కాలువ మరమ్మతు

గుత్తి రూరల్: గుంతకల్లు మండలం వైటీ.చెరువు నుంచి గుత్తి చెరువుకు నీటిని తరలించే కాలువలకు శనివారం మరమ్మతులు చేపట్టారు. గుత్తి మునిసిపాలిటీలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొనడంతో గుత్తి చెరువును నీటితో నింపాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కలెక్టర్, ఇరిగేషన్ అధికారులను కోరారు. అదే విధంగా గుత్తి చెరువుకు నీటి విడుదల చేయాలని పట్టణానికి చెందిన కొందరు గుత్తి ఆరో అదనపు జిల్లా కోర్టులో పీఎల్‌సీ పిటిషన్ వేశారు. కోర్టు ఆదేశాలు, ఎమ్మెల్యే విజ్ఞప్తితో ఇరిగేషన్ అధికారులు స్పందించి గుతి చెరువుకు నీరు వచ్చే కాలువలలో పిచ్చి మొక్కలు, అడ్డుగా ఉన్న రాళ్లను తొలగించారు. మూడు రోజుల పాటు గుత్తి మండలం కొజ్జేపల్లి నుంచి గుంతకల్లు మండలం వైటీ.చెరువు వరకూ కాలువల్లో పూడిక తొలగించారు. ఇరిగేషన్ అధికారులు శనివారం రజాపురం వద్ద కాలువను పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ హుస్సేన్‌పీరా, నాయకులు బేడల వెంకట్రాముడు, రంగస్వామి, సునీల్, జీవు రమణ, కౌన్సిలర్లు నరేష్, రమణ, కమిషనర్ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఏఈ గురుప్రసాద్ పాల్గొన్నారు.



కాలువలో రాళ్లు తొలగిస్తున్న జేసీబీ

ఆలయాల మూసివేత



మూతపడిన చింతలరాయుడి ఆలయం

తాడిపత్రి అర్బన్: చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకుని పట్టణంలోని బుగ్గ రామలింగేశ్వరస్వామి, చింతల వెంకటరమణస్వామి ఆలయంతో పాటు వివిధ ఆలయాలను అర్చకులు శనివారం మధ్యాహ్నం మూసివేశారు. ఆదివారం ఉదయం ఆలయాల తెరుస్తామని అర్చకులు తెలిపారు.

తాడిపత్రిటౌన్: ఆలూరు రంగనాథస్వామి ఆలయాన్ని శనివారం సాయంత్రం మూసివేశారు. చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసివేసినట్లు ఈఓ సుబ్రహ్మణ్యం తెలిపారు.

జగనన్నతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు

గుంతకల్లుటౌన్: సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు సాధ్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని 37వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి గడిచిన నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో ఆయా కుటుంబాలకు జరిగిన మేలును తెలియజేశారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు వేయించాలని ప్రజలు ఎమ్మెల్యేను విన్నవించారు. సమస్యలను నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల,మత, పార్టీలనే తేడా లేకుండా అర్హతే ప్రామాణికంగా జగనన్న అవినీతి రహిత పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా జగనన్న జనరంజక పాలన సాగించి యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి పరుగులు పెట్టాలంటే మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ ఇన్‌చార్జ్ పరుశురాముడు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, కమీషనర్ మల్లికార్జున, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీఆర్.మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్లు రామలింగప్ప, రామాంజినేయులు, పార్టీ యువనేత సిబి.మంజునాథరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు సుంకిరెడ్డి, నాయకులు ఆంథోని, అరుణ, రేణుక, భాగ్యమ్మ, వలి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

సంక్షిప్త సమాచారం

జనసేన నాయకుల బరితెగింపు

పెద్దపప్పూరు: జనసేన నాయకులు బరితెగించారు. పెద్దయక్కలూరులో శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఇంటిపై దాడి చేశారు. పోలీసుల వివరాల మేరకు..గ్రామంలో కుమ్మర ఆదినారాయణ, రమాదేవి దంపతులు, జంగం నాగిరెడ్డి, నారాయణమ్మ దంపతులు ఎదురెదురు ఇళ్లలో జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం చిన్నపాటి విషయం ఒకరినొకరు వాదులాడారు. ఇదే విషయాన్ని జంగం నాగిరెడ్డి తన అల్లుడైన జనసేన తాడపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీకాంత్ రెడ్డికి వివరించాడు. శ్రీకాంత్ రెడ్డి తన అనుచరులతో అర్ధరాత్రి ఆదినారాయణ, రమాదేవి ఇంటిపై రాళ్లతో దాడిచేశారు. ఘటనలో రమాదేవి, ఆదినారాయణ, నారాయణ స్వామికి స్వల్పగాయాలయ్యాయి. బాధితురాలు రమాదేవి ఫిర్యాదు మేరకు శ్రీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జంగం నాగిరెడ్డి, నారాయణమ్మ, స్వాతి, శివరంగనాథ, రసూలు, అక్బరు, జితేంద్ర రెడ్డి, మణికంఠ, కిరణ్ కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శరత్‌చంద్ర తెలిపారు.

సేవాగఢ్‌లో కేంద్ర మంత్రి ప్రత్యేక పూజలు

గుత్తి రూరల్: సేవాగఢ్ సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ ఆలయంలో శనివారం కేంద్ర టూరిజం, పోర్టు, షిప్పింగ్, వాటర్‌వేస్ శాఖ మంత్రి శ్రీపాద యశోనాయక్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జగదాంబ ఆలయాన్ని సందర్శించారు. టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వత్థనాయక్ పాల్గొన్నారు.

గుత్తిలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, చైర్ పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్‌పర్సన్ వరలక్ష్మి, పద్మలత, కౌన్సిలర్లు వరదరాజులు, రాజేశ్వరి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పామిడి: ఏపీ స్కూల్‌గేమ్స్ జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఖాదర్‌పేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బీ సరిత శనివారం తెలిపారు. అండర్–14 బాలికల విభాగంలో పీ సౌమ్య, ఆర్ ప్రణయ, ఎల్ మానస నెల్లూరులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొంటారన్నారు.

బుక్కరాయసముద్రం: ఇటీవల అనంతపురంలో జరిగిన బాల్‌బాడ్మింటన్ పోటీల్లో సిద్దరాంపురం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం నీరజ, పీడీ శంకర్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు గౌతం, నిషాంతి, సూర్య ప్రకాష్, బ్రాహ్మణిని వారు అభినందించారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

నార్పల: గుంజేపల్లిలో ఆదివారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి తెలిపారు. ప్రభుత్వవిద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

గుత్తి రూరల్: గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఎంపీపీ తనచాంబర్‌లో ఎంపీడీఓ శివాజీరెడ్డితో కలసి విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో లోఓల్టేజీ సమస్య పరిష్కరించాలన్నారు. జగనన్న లేఔట్ల బోర్లకు త్వరగా విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. సమావేశంలో ఏఈ శ్రీకుమార్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

టౌన్ బ్యాంక్ పాలక వర్గం ప్రమాణం

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని గుత్తి కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ కార్యాలయంలో శనివారం ఎన్నికల అధికారి బండి సత్యనారాయణ రెడ్డి నూతన పాలక వర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొదట అధ్యక్ష, ఉపాధ్యక్షులు అబ్దుల్ జిలాన్, రామ్మోహన్, తర్వాత డైరెక్టర్లు ప్రమాణం చేశారు. అబ్దుల్ జిలాన్ వరుసగా ఐదో సారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయడం విశేషం. టౌన్ బ్యాంకు సీఈఓ మహేశ్వర ప్రసాద్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం

గుంతకల్లు: క్రీడల్లో గెలుపోవటం సహజమని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పది రోజులుగా స్థానిక రైల్వే క్రీడా మైదానంలో జరుగుతున్న వాల్మీకి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్వీఆర్ మోహన్ హాజరయ్యారు. గెలుపొందిన జట్లకు ఎమ్మెల్యే షీల్డ్‌తో పాటు నగదు బహుమతులను అందజేశారు.

నిధుల గోల్‌మాల్ నిజమే!

పుట్లూరు: కోమటికుంట్ల గ్రామైక్య సంఘంలో నిధుల గోల్‌మాల్ జరిగింది వాస్తవమేనని అధికారులు నిర్ధారించారు. దీనిపై శనివారం ఏపీఎం వెంకటరామిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు.. గ్రామైక్య సంఘం అధ్యక్షురాలిగా గతంలో పని చేసిన సుజాత నిధులను దుర్వినియోగం చేసినట్లు శాంతి, గంగోత్రి సంఘాలకు చెందిన సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఏపీఎం వెంకటరామిరెడ్డి బ్యాంకు స్టేట్‌మెంట్ల ఆధారంగా రూ.2.63 లక్షలు దుర్వినియోగం అయినట్లు నిర్ధారించారు. 2014 జూన్ 28న రూ.20 వేలు, 2017 సెప్టెంబర్ 4న రూ.1.43 లక్షలు, 2018 జూలై 23న రూ.50 వేలు, 2019 మార్చి 25న రూ.50 వేల చొప్పున సుజాత డ్రా చేసుకున్నట్లు గుర్తించారు. నిధుల రికవరీకి చర్యలు తీసుకోవాలని శనివారం ఎస్ఐ దిలీప్‌కుమార్‌కు ఏపీఎం ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎద్దు పొడిచి వ్యక్తికి తీవ్ర గాయాలు

గుత్తి రూరల్: కర్నూలు జిల్లా తుగ్గలి మండలం సూర్య తండాలో ఎద్దు పొడిచి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన కృష్ణ శనివారం వేకువజామున ఇంటి బయట కట్టేసిన ఎద్దుకు మేత పెట్టేందుకు వెళ్లాడు. అయితే ఎద్దు ఒక్కసారిగా కృష్ణను కొమ్ములతో ఎత్తి పక్కనున్న రాళ్లపై పడేసింది.